ఉదయం కథ

# అపశృతి

రంగనాయకులు హడావిడిగా ఇంటికి వచ్చాడు. అతను వచ్చేటప్పటికి భార్య తాయారు తలవిరబోసుకుని, లోపలి గడప మెట్లమీద కూర్చుని, పనిమనిషి చేత పేలు చూపించుకుంటోంది. అది చూసి రంగనాయకులకి మండిపోయింది. కానీ, ఏం చేయలేదు. కిళ్ళీబడ్డీ నడుపుకునే తనకి ఏరికోరి పిల్లనిచ్చాడు లక్షలతో వ్యాపారాలు చేసే గుర్నాథం. అతనికి మగపిల్లలు లేకపోవడం వల్ల, ఉన్నది ఒక్కగానొక్క ఆడపిల్ల అవడం వల్ల అల్లుణ్ణి ఇల్లరికం తెచ్చుకున్నాడు. తన వ్యాపారాలన్నీ క్రమేణా అల్లుడికి అప్పగించాడు.

తాయారు ఆ ఇంట్లో పుట్టింది.ఆ గడపల్లో పెరిగింది. ఆ ప్రహరీల్లో ఆడుకుంది. కాబట్టి ఆమె అక్కడ ఎందుకూ భయపడదు, ఎవరికీ భయపడదు. అప్పటికీ రంగనాయకులు రెండు మూడు సార్లు భయపెట్టాలని చూశాడు గానీ, ఆమె రియాక్షన్ గమనించాక భయపడి ఆమెను భయపెట్టడం మానేశాడు. అందుకే సౌమ్యంగా అడిగాడు.

"ఐదుగంటలకల్లా వస్తాను రెడీగా ఉండమని చెప్పానుగదా! ఈ అవతారమేమిటి:"

"ఆ సంగీతం గింగీతం నాకెందుకు? కావాలంటే సినిమాకన్నా పోదాం పద... వేటగాడికో... అద్దె మొగుడుకో.."

"అదికాదే.. ఈ రోజు మా క్లబ్ వార్షికోత్సవం. ఏ ప్రోగ్రాం పెట్టాలి వార్షికోత్సవానికని ఆలోచిస్తుంటే— మాండొలిన్ శ్రీనివాస్ ప్రోగ్రామ్ పెడదామని నేనే ప్రపోజ్ చేశా మా క్లబ్బులో...."

"అంటే ఏందండీ?"

"నాకూ సరిగ్గా తెలియదు. ఒకసారి పేపర్లో చూశాను. ఆ అబ్బాయి ఎవరో పదిహేను సంవత్సరాలకే సంగీతంలో పేరు తెచ్చుకున్నాడట. ఆ అబ్బాయిని గురించి తెగ పొగుడుతూ రాశారు. నేను చాలా రోజుల క్రితం చదివాను గుర్తుంది. అందుకే రెకమండ్ చేశా, మన వార్షికోత్సవానికి పిలుద్దామని అందరూ ఒప్పుకున్నారు. ఈ రోజు ఆ ప్రోగ్రాం. మనం పోకపోతే ఎలా? పైగా సి.టి.ఓని ముఖ్య అతిథిగా పిలిచాం. స్థానిక ఎం.పి అధ్యక్షుడు. అతనితో నాకు చిన్నపని కూడా ఉంది. మాట్లాడాలంటే ఇదే సరైన అదును. త్వరగా తయారుకా పోదాం"అన్నాడు.

విరబోసుకున్న వెంట్రుకల్ని వెనక్కి తోసుకుంటూ. "తప్పదా?" అంది తాయారు.

"నామాట విను నీకు పుణ్యముంటుంది. పైగా ప్యాట్రన్ టిక్కెట్లు వంద రూపాయలు పెట్టి టికెట్టుకొన్నవాళ్ళు కూడా మన వెనకే... కానీ త్వరగా పోదాం"

అసహనంగా లేచింది తాయారు. పోయేది సినిమాకు కాదు కాబట్టి త్వరగానే మేకప్ పూర్తి చేసుకుని బయలుదేరింది మామూలుగా. అయితే ఏ చీర కట్టకోవాల్నో, దానికి ఏ జాకెట్ సరిగ్గా మ్యాచ్ అవుతుందో, బొట్టు, గాజులు— ఇత్యాదులు సరిగ్గా మేచింగ్ సరిపోయాయో లేదో చెప్పడానికి, ఆమె సందేహాలు తీర్చడానికి ప్రక్కనున్న వాళ్ళ మతి పోతుంది. ఈ రోజు ఆ గొడవలేం లేకుండా వెంటనే బయలుదేరేసరికి రంగనాయకులకి మహా ఆనందం కలిగింది.

తమ మూడేళ్ళపాపని పనిమనిషికి అప్పగించి, చంటిపిల్లాణ్ణి భుజాన వేసుకుని స్కూటర్ ఎక్కింది. దారిలో బెదిరించినట్లుగా చెప్పింది.

"ఈ రోజు మీ మాట విన్నందుకు, రేపు నామాట వినాలి. అద్దె మొగుడు సినిమాకి తీసుకుపోవాలి"

'అలాగే" అన్నాడు.

స్కూటర్ ఆడిటోరియం వద్దకు చేరుకుంది.

గేటు బయట కొంతమంది జనాలున్నారు. వాళ్ళని చూసి తాయారు అంది.

"ఇంకా గేట్లు తీసినట్టులేదండీ"

"ఇదేమన్నా సినిమా హాలా! గేట్లు తియ్యకపోవడానికి ఉదయం నుంచి అరేంజ్‌మెంట్లు చేస్తూనే ఉన్నారు. వీళ్ళు ప్రోగ్రాం చూడాలని వచ్చిన వాళ్ళలా ఉన్నారు. టిక్కెట్లు లేనట్లున్నాయి. అందుకే బయట నిలుచున్నారు"

"డ్రామాల వాళ్ళు వొదిలేసినట్లు కొద్దిసేపు అయిన తరువాత టిక్కెట్లు లేనోళ్ళందర్నీ లోపలికి వొదిలేస్తారా?"

"ఆ విషయం నీకెలా తెలుసే? నువ్వెప్పుడైనా డ్రామాలు చూశావా?"

"చిన్నప్పుడు మా తాత వాళ్ళ ఊరికి పోయినప్పుడు చూశాలే"

"అలా వదలం" అన్నాడు స్థిరంగా.

"వాళ్ళు గోడలు దూకి వస్తే"

"వాళ్ళేమన్నా సినిమా ప్రేక్షకులు అనుకున్నావా? పాట వినబడంగానే గోడలు దూకి వచ్చెయ్యడానికి. వారు సంగీతం ప్రేక్షకులు. గోడలు దూకేవాడికి, గొందులు దూకేవాడికి సంగీతం తెలియదులే" అన్నాడు. ఆమె ఇంకేం మాట్లాడలేదు.

శ్రీమతితో లోపలికెళ్ళాడు. ముందు నుంచి రెండవ వరుసలో మధ్య సీట్లో భార్యను కూర్చోబెట్టి ప్రక్కసీటుమీద చేతిగుడ్డవేసి.


"కూర్చోనుండు. ఇప్పుడే వస్తా" అని చెప్పి బయటకు వెళ్ళాడు. ఆ తరువాత కొద్ది సేపట్లోనే చాలామంది ప్రేక్షకులు వచ్చేశారు. ఆడిటోరియం దరిదాపు నిండిపోయింది.

వేదికమీద తెర తొలగింది.

మధ్యలో మండొలిన్ శ్రీనివాస్. ప్రక్కన సహకార వాయిద్యాలు అంతా చెప్పట్లు


## ప్రిపియా స్వాపానందం

కర్నాటకలో ప్రసిద్ధిచెందిన వంటకం 'బిసిబెళి హుళి అన్న'. అంటే అర్థం వేడి పప్పు, సాంబారు కలిపిన అన్నం అని అర్థం. ఉత్తర భారతదేశంలో ఇదేవిధంగా తయారుచేసే పదార్థాన్ని కిచిడి అంటారు.



© Amrita Bharati 1990





**కలిపినట్లుంది...!**

ఇద్దరు నెంబర్ వన్ రచయితలు మాట్లాడుకుంటున్నారు.

"నేను మొన్న వ్రాసిన 'పాలకథ' చదివావా?"

"చదివాను. గతంలో నేను వ్రాసిన 'కాఫీ కథ' లో కాస్త పాలు కలిపినట్లుంది"

కె.వి.మధుసూదనరావు,
కాకినాడ.

కొట్టారు.

"ఆ అబ్బాయ్... ఆ అబ్బాయే..." రహస్యపు కేకలు.

ప్రేక్షకులకు నమస్కారం చేశాడు.

ప్రార్థన పూర్తి అయ్యాక శ్రీరాగంలో ఎందరో మహానుభావులు ప్రారంభించాడు. హాలులో శబ్దాలు ఇంకా పూర్తిగా సద్దుమణగలేదు. అక్కడక్కడ మాటలు వినిపిస్తున్నాయి.

ఇంతలో పెద్ద రచ్చ!

ఎం.పిగారు, సి.టి.ఓ గారు వాగి మందీ మార్బలం లోపలికొచ్చారు. వాళ్ళను చుట్టుముట్టి ఇంకా చాలా మంది లోపలికి వచ్చారు రచ్చరచ్చగా.

'దడదడమని శబ్దాలు.

ఎం.పి.గారు ముందు వరుసలో మధ్యలో కూర్చున్నారు. ఆయనకు దగ్గరలో కూర్చోవాలని అంతా తోసుకున్నారు.

రంగనాయకులు వచ్చి భార్య ప్రక్కన కూర్చున్నాడు. అతని సీటు ఎం.పిగారికి, సి.టివో గారికి మధ్యలో వెనుక సీటు. అతని ఆనందానికి అంతులేదు. భార్యతో అన్నాడు.

"నువ్వు రావటం వల్ల నాకు సరైన ప్లేస్‌లో సీటు దొరికిందే"

"నీకు సీటు తీసిపెట్టడానికా నేను వచ్చింది" అని అంటుందనుకున్నాడు గానీ, తాయారు ఆనందంతో ఓ చిరునవ్వు విసిరింది.

వేదిక వైపు చూశాడు.

వేదికమీద ఎవరున్నారో కనిపించలేదు. ఎం.పి చుట్టూతా నిలబడ్డవాళ్ళు అడ్డంగా ఉన్నారు. కొంతమంది అతనితో వంగిమాట్లాడుతున్నారు.


వెనుక నుంచి ఎవరో కేకవేశారు, కూర్చోమని. కొంతమంది గొంతుక్కూర్చున్నారు. కొంతమంది వంగి మాట్లడుతూనే ఉన్నారు.

పెద్దగా శబ్దాలు వినిపిస్తూనే ఉన్నాయి.

వేదికమీద ఉన్న వాళ్ళెవరో నిర్వాహకులను పిలిచి చెప్పినట్లున్నారు. వాళ్ళు వచ్చి వీళ్ళను బతిమలాడి సీట్లలో కూర్చోబెట్టారు.

శ్రీనివాస్ మళ్ళీ నాట రాగం ఆదితాళంలో

పాణుగోటి కృష్ణారెడ్డి




జగదానందకారకా మొదలుపెట్టాడు.

రంగనాయకులు సీటులో ముందుకు జరిగి ఎం.పిగారి చెవిలో ఏదో గుసగుసలాడుతున్నాడు. పి.ఎ.ని చూసినప్పుడు అతనికో నమస్కారం పారేసి, మళ్ళీ గుసగుస ప్రారంభించాడు.

తాయారుకు తలనొప్పిగా ఉంది. ఆ కుర్రాడే పో పాడుతున్నాడు వెనుక కూర్చున్నవాళ్ళు చప్పట్లు కొడుతున్నారు. తాయారుకు విసుగ్గా ఉంది. కుర్రాడు ముద్దుగా ఉన్నాడుగానీ ఆ, తీగంమీద టింగ్ టింగ్‌మని ఆ ముక్కతో గీయుతూ ఉంటే జనాలకు అంత ఆనందం ఏమిటో ఆమెకు అర్థం కాలేదు. చుట్టూతా చూసింది. కొంతమంది ఆనంద పారవశ్యంలో ఉన్నారు. కొంతమంది ఎటో చూస్తున్నారు.

తాయారు ప్రక్కన కూర్చున్నావిడ బ్యాగ్ లోంచి చక్కపోడి ప్యాకెట్ తీసి, పిడికెడు చేతిలో పోసుకుని, నోట్లో వేసుకుంది. బఠానీలు నమిలినట్లుగా నములుతూ ఆలోకంలో పడిపోతే ఆమెను అడిగింది తాయారు.


"మీకు నచ్చిందండీ ప్రోగ్రాము"

"మా పిల్లాడు... ఉల్లిపాయల కమిషన్ ఏజెంట్ వెంకటాచారికి ఎవరో టిక్కెట్టు అంటగట్టినారంట రెండొందల రూపాయలు తీసుకోని. రెండొందల టిక్కెట్టు ఊరికే పారెయ్యడం ఎందుకని వచ్చా... ఓ పాటాలేదు ఓ పద్యంలేదు.... పోదాం అంటే ఇంకా ఎవరూ లెయ్యాల పోలి. ఎవరన్నా లేస్తారేమో వాళ్ళతో పాటు నేను కూడా పోదామని చూస్తుండ" అంది.

అంతలో పిల్లాడు ఏడ్చాడు. ఓదార్చే ప్రయత్నం లో పడింది. ఏడుపు విని ఎం.పి.వెనక్కి తిరిగి చూశాడు.

'మా కోడే' పరిచయించాడు రంగనాయకులు. ఆమె ఎంతగా సముదాయిస్తున్నా పిల్లాడు ఏడుపు మానలేదు. "మనం తర్వాత మాట్లాడుకుందాం. ముందు పిల్లాడి సంగతి చూడండి" అన్నాడు.

ఆయన చెవిలో గుసగుసలు మానేసి కోపంగా భార్య చేతిలోంచి పిల్లాణ్ణి తీసుకున్నాడు.



మరో పది నిముషాలు ఉండి ఎం.పి గారు లేచారు వెళ్ళడానికి. ఓ పాతిక, ముప్పై మంది బయలు దేరారు, ఆయనతో కూడా.

వాళ్ళంతా వెళ్ళిపోయారు.

ముందు వరుసల్లో చాలా కుర్చీలు ఖాళీ అయిపోయాయి.

'సీతమ్మ మాయమ్మ...' వసంత, ఆదితాళం లో పాడుతున్నాడు శ్రీనివాస్.

అక్కడొకరు, అక్కడొకరు వెళ్ళిపోతున్నారు.

తాయారు పోదామంది

"నేనింత వరకు ఆ కుర్రాణ్ణి సరిగ్గా చూడను కూడా లేదే" అన్నాడు. ఎంతసేపు చూస్తావ్? చూసినా నీకేం అర్థం కాదు నాకులే. పద...పోయిన సినిమాకి పోయినా పోయేది. పెద్ద వ్యాపకుడి మాదిరి బయలుదేరావ్! తొందరగా బయలుదేరండి. బస్‌లో వెళ్ళాలి... తెలుగు సినిమాలు వస్తాయి" అంది.

రంగనాయకులుకి కూడా హాల్‌లో ఏం మాధుర్యం దొరకలేదు.

ఇద్దరూ బయలుదేరారు.

స్కూటర్ తీయడానికి వెళ్ళాడు రంగనాయకులు. తాయారు గేటు బయటకు నడిచింది. అక్కడ భర్తకోసం ఎదురు చూస్తూ నిలబడింది. వేరు శెనక్కాయలు అమ్ముకునే ఒకతను వస్తే, పావలాకి వేరు శెనక్కాయలు కొన్నది. తింటూ ఉంటే, అప్పటి వరకూ ప్రక్కన నిలబడి ఉన్న కుర్రాడు అడిగాడు.

"ప్రోగ్రాం చూసి వస్తున్నారా?"

"ఆ..."

"గొప్పగా ఉందండీ"

"ఆ"

"ఖరహరప్రియ, ఆదితాళంలో ప్రక్కల నిలబడి అనే గీతం పాడారా?"

చిక్కముఖం వేసింది తాయారు.

మరో రాగం పేరు చెప్పి.. పాడారా అని అడిగి, అమృతం తాగినట్టు ముఖం పెట్టాడు. ఇంతలో భర్త వచ్చాడు.

"ఇతనేదో అడుగుతున్నాడు" అంది

ఏమిటన్నట్టు చూశాడు రంగనాయకులు.

అతను అడిగిన సమాచారం ఇస్తూ అడిగాడు.

"సంగీతం అంటే అంత అభిమానం ఉన్నవాడివి ఓ రెండు రూపాయల టిక్కెట్టు కొనుక్కుని లోపలికి వచ్చి వినకూడదా?" విసుగ్గా కోపంగా అన్నాడు.

"ఏ పేరు అయితేం, ముందు తొందరగా ఇంటికి పదండి పోదాం" ○